ENADU

18 OCT 2021

## 'పరిశీలనలో ఎస్సీ, బీసీ రిజర్వేషన్ల అంశం'

**యానాం:** పుదుచ్చేరి వ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కోసం బీసీ, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించే అంశం ప్రభుత్వం పరిశీలిస్తోందని లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందర రాజన్ తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని న్యాయ నిపుణుల పరిశీలనకు ప్రభుత్వం పంపిందన్నారు.

ANDHRA JYOTHI

18 OCT 2021

## యానాంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

యానాం, అక్టోబరు 17: యానాం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఏఐసీసీ పరిశీలిలకురాలు జి.ఉషానాయుడు అన్నారు. రెండు రోజుల పర్యటన కోసం కాంగ్రెస్ బృందం యానాం వచ్చింది. యానాం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్ధాని దినేష్ నేతృత్వంలో నియోజకవర్గంలోని పలు గ్రామల్లో ఉషానాయుడు పర్యటించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. యానాంలో పార్టీ అభివృద్ధి, మున్సిపల్ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. యానాం మున్సిపల్ ఎ న్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. యానాంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని కార్యక్రమాలు దినేష్ నేతృత్వంలో జరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రతినిధులు గంట సూర్యకిరణ్, ఎస్.అమురదర్షన్ తదితరులు పాల్గొన్నారు.

SAKSHI

18 OCT 2021

## కోడ్ కొనసాగుతుంది

**యానాం:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ) కొనసాగుతుందని, మద్రాసు హైకోర్టు ఎన్నికలపై స్టే ఇవ్వలేదని ఆదివారం పుదుచ్చేరి స్టేట్ ఎన్నికల కమిషనర్ రాయ్ పి థామస్ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేలకు స్పష్టంగా లేఖలు రాసినట్లు తెలిపారు. ఎంసీసీని ఉపసంహరించాలని పలువురు ఎమ్మెల్యేలు కోరుతున్న నేపథ్యంలో ఆయన కోడ్‌పై స్పష్టతనిచ్చారు. ఎన్నికల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో యానాంలో సైతం ఎంసీసీ అమలులో ఉండడంతో సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రత్యేక చెక్ పోస్టులు కొనసాగుతున్నాయి.

## నవోదయకు దరఖాస్తుల ఆహ్వానం

**యానాం:** స్థానిక మెట్టకూరు జవహర్ నవోదయ విద్యాలయలో 6, 9 తరగతుల్లో 2022-23 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదివారం నవోదయ విద్యాలయ సమితి కమిషనర్ వినాయక్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్‌కు నవంబర్ 30, లేటరల్ ఎంట్రీకి అక్టోబర్ 31 ఆఖరు తేదీ అని తెలిపారు. ప్రవేశపరీక్షలను 2022 ఏప్రిల్ 9, 30 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు పరీక్షను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని ఆర్‌ఏఓ అమన్‌శర్మకు పంపిన లేఖలో పేర్కొన్నారు.